प्रेस प्रकाशनी ప్రెస్ రిలీస్

भारतीय रिज़र्व बैंक
భారతీయ రిజర్వ్ బ్యాంక్

వెబ్‌సైట్ : www.rbi.org.in/hindi
ఈ-మెల్/ ఇమెయిల్ : helpdoc@rbi.org.in

संचार विभाग, केंद्रीय कार्यालय, शहीद भगत सिंह मार्ग, फोर्ट, मुंबई - 400 001
ఆశయవినిమయ వకుప్ప్, కేంద్ర కార్యాలయం , షాహిద్ భగత్ సింగ్ మార్గ్ , ఫోర్ట్, ముంబై- 400 001 फोन/ఫోన్ : **022 - 2266 0502**

తేది : 12/07/2024

పుసద్ పట్టణ సహకార బ్యాంకు లిమిటెడ్, పుసద్, మహారాష్ట్ర పై భారతీయ రిజర్వు బ్యాంకు వారిచే ఆర్థిక జరిమానా విధింపు

పట్టణ సహకార బ్యాంకులలో సూపర్వైజరీ ఏక్షన్ ఫ్రేమ్ వర్క్ కు సంబంధించి, భారతీయ రిజర్వు బ్యాంకు ఇచ్చిన నిర్దేశిత ఆదేశాలను ఉల్లంఘించినందులకుగాను పుసద్ పట్టణ సహకార బ్యాంకు లిమిటెడ్, పుసద్, మహారాష్ట్ర పై భారతీయ రిజర్వు బ్యాంకు తమ ఉత్తర్వు తేదీ 28 జూన్ 2024 ద్వారా రు.2. 50 లక్షల(అక్షరాల రెండు లక్షల ఏభై వేల రూపాయలు మాత్రమే) ఆర్థిక జరిమానా విధించడమైనది. బ్యాంకింగ్ రెగ్యులేషన్ చట్టము 1949 లోని సెక్షన్ 47 ఎ(1) (సి) మరియు సెక్షన్ 46(4)(ఐ) మరియు సెక్షన్ 56 ల ద్వారా తమకు సంక్రమించిన అధికారాలకు లోబడి రిజర్వు బ్యాంకు ఈ జరిమానా ను విధించడమైనది. ఈ బ్యాంకులో 31 మార్చ్ 2023 ఆర్థిక పట్టికల ఆధారంగా భారతీయ రిజర్వు బ్యాంకు చట్టబద్ధ తనిఖీ నిర్వహించారు. ఆ తనిఖీ లో ఈ బ్యాంకు, చట్టపరముగా పాటించవలసిన విధి విధానాలను/భారతీయ రిజర్వు బ్యాంకు ఆదేశాలను పాటించలేదని గమనించి,తత్సబంధిత పత్రములను పరిశీలించి బ్యాంకింగ్ రెగ్యులేషన్ చట్టము ప్రకారము పాటించనందులకు గాను ఈ బ్యాంకుపై జరిమానా ఎందుకు విధించకూడదో వివరణ ఇవ్వవలసినదిగా నోటీసు ఇవ్వడమైనది. ఈ బ్యాంకు సమర్పించిన వివరణ పరిశీలించిన మీదట, వ్యక్తిగత మౌఖిక విచారణ లో వాదన విన్నమీదట, సూపర్వైజరీ ఏక్షన్ ఫ్రేమ్ వర్క్ కు సంబంధించి, భారతీయ రిజర్వు బ్యాంకు ఇచ్చిన నిర్దేశిత ఆదేశాలను ఉల్లంఘించి భారతీయ స్టేట్ బ్యాంకు వారు ఇచ్చే వడ్డీ రేట్ల కంటే తమ బ్యాంకు డిపాజిట్ దారులకు ఎక్కువ వడ్డీ రేట్లు ఇస్తున్నారని నిర్ధారించుకుని ఈ బ్యాంకు పై ఆర్థిక జరిమానాను విధించడమైనది. ఈ చర్య భారతీయ రిజర్వు బ్యాంకు నియంత్రణ అనుపాలనల లోపాలపై ఆధారపడి తీసుకున్నదే తప్ప, బ్యాంక్ తన వినియోగదారులతో కుదుర్చుకున్న ఏదైనా లావాదేవీ లేదా ఒప్పందం యొక్క చెల్లుబాటుపై వ్యక్తీకరించే అభిప్రాయంగా అన్వయించుకోరాదు. మరియు, ఈ ఆర్థిక జరిమానా విధించడం వలన ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు పై భారతీయ రిజర్వు బ్యాంకు తీసుకునే ఏ ఇతర చర్య పై ప్రతికూల ప్రభావం చూపదు.

పునీత్ పంచోళీ
చీఫ్ జనరల్ మేనేజర్

పత్రికా ప్రకటన :2024 -2025 /688